## ఈద్గా మైదానంలో ఏర్పాట్లు పరిశీలన

**తిరుపతి టౌన్ :** శనివారం ఈద్గామైదానంలో జరగనున్న రంజాన్ ప్రార్థనలకు తిరుపతి నగర పాలక సంస్థ తరపున అన్ని వసతులను కల్పించినట్లు కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి అన్నారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ స్టేడియం పక్కనున్న ముస్లీంల ప్రార్థనా స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. పందిళ్లు వేయించామని, కూలర్లు, ఫ్యాన్లు, తాగునీరు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్‌కె బాబు, కోఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాష, ఇమామ్, ముస్లీం నాయకులు తిరుపతి ఖాజి సయ్యద్ షఫీ, మహ్మద్ ఖాద్రీ, చోటా ఖాసిమ్, ఇమ్రాన్, గఫూర్, రఫి, హిందూస్థాన్, ముర్తుజా, మున్సిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డిఇ రవీంద్రరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోపి పాల్గొన్నారు.

# ఎంత 'హీనం'



- 'బక్క'చిక్కుతున్న ' బాల్యం
- పిల్లలు, గర్భిణీలకు అందని పౌష్టికాహారం
- తూతూమంత్రంగా సర్వేలు, కంటితుడుపు చర్యలు
- ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 70శాతం రక్తహీనత
- 12 వేల మందిని పరీక్షిస్తే 9 వేలమందిదీ ఇదే వ్యథ
- చోద్యం చూస్తున్న వైద్య, ఆరోగ్యశాఖ

ప్రజాశక్తి- తిరుపతి

**పోషకాహార లోపంతో భవిష్యత్ బక్కచిక్కుతోంది. మహిళా శక్తి సైతం ఎనీమియాతో బాధపడుతోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మహిళల్లో 70శాతానికి పైగా రక్తహీనత వేధిస్తోంది. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ 12 వేలమంది మహిళలు, గర్భిణులను పరీక్షిస్తే 9 వేల మందికి పైగా రక్తహీనతతో బాధపడుతున్నట్లుగా తెలుస్తోంది. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక విద్యాకేంద్రాల్లోని పిల్లల్లోనూ దాదాపు 15 వేల మందికిపైగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అటు ప్రభుత్వం, ఇటు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు తూతూ మంత్రంగా సర్వేలు చేసి కంటితుడుపు చర్యలు తీసుకుంటున్నారే తప్ప అవసరమైన పౌష్టికాహారాన్ని పూర్తిగా అందించలేకపోతున్నారని ప్రజాసంఘాలు వాపోతుండటం గమనార్హం.**

వైద్యరంగంలో రాయలసీమకే తలమానికంగా నిలుస్తున్న తిరుపతిలోని ప్రభుత్వ మెటర్నటీ ఆస్పత్రికి వస్తున్న ప్రతి 100 మంది మహిళల్లో దాదాపు 70 నుంచి 80 శాతం మంది మహిళల్లోనూ రక్తహీనత తలెత్తుతోందని, ప్రసవం సమయంలో అవసరానికి సరిపడా రక్తమూ దొరకడం లేదని సాక్షాత్తూ అక్కడి వైద్యులు చెబుతుండటం శోచనీయం. దీంతో రక్తం కోసం తిరుపతి రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, వివి మహల్ రోడ్డులోని ప్రైవేటు బ్లడ్‌బ్యాంకుల నుంచి ప్రతిరోజూ 150 నుంచి 200 యూనిట్లు వరకు తీసుకెళుతుండటం గమనార్హం. అలాగే హైరిస్కు ఉన్నటువంటి వారిపట్ల ఎందుకు నిత్యం మానిటరింగ్ చేయడం లేదని, పిల్లలు, మహిళలు, బాలింతలు, గర్భిణీల ఆరోగ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడూ పర్యవేక్షించి అప్పటికప్పుడు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందంటూ ప్రముఖ వైద్యురాలు కృష్ణప్రశాంతి పేర్కొంటున్నారు. ప్రసవానికి 9 నెలలు ఉన్నప్పటికీ ఈలోపు అందాల్సిన పౌష్టికాహారాన్ని అందివ్వగలిగితే రక్తహీనతను నివారించవచ్చని ఆ దిశగా అటు ప్రభుత్వం, ఇటు సమాజమూ ఆలోచించాలని హితవు పలుకుతున్నారు. వీటిపై తిరుపతి వైద్య, ఆరోగ్యశాఖాధికారిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించకపోవడం గమనార్హం.

ప్రభుత్వ అలసత్వం, పోషకాహార పంపిణీలో చోటుచేసుకుంటున్న లోపాల వల్ల ఎనీమియా తీవ్రరూపం దాల్చుతోంది. గుడ్లు, బాలామృతం , పాలు ఇతర పోషకాహార లోపంతో చిన్నారుల్లో 60 నుంచి 70 శాతం, మహిళల్లో 50 నుంచి 60 శాతం, గర్భిణీల్లో 70 నుంచి 80 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారని సర్వేలు చెబుతున్నాయి. గర్భిణులు, బాలింతలు, అప్పుడే పుట్టిన నవజాత శిశువులు సైతం రక్తహీనతతో నీరసంగా ఉండటం, బరువు తక్కువుండటం, ఎత్తు పెరగకపోవడం, దేహం పాలిపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో భవిష్యత్ తరాల ఆరోగ్యంపై ఎఫెక్ట్ పడుతోంది. 2.5 కిలోల బరువుతో పుట్టాల్సిన శిశువులు చాలా బలహీనంగా ఉండి పురిట్లోనే కన్నుమూస్తున్నారు. రక్తం లేక ప్రసవవేదన భరించలేక తల్లులు తనువు చాలిస్తున్నారు. ఇలా తిరుపతి మెటర్నటీ, రుయా చిన్నపిల్లల ఆసుపత్రుల్లో ప్రతి నెలా తరచూ 15 మంది 20 మంది మరణిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే రక్తహీనత నివారణ చర్యల్లో భాగంగా పాలు, గుడ్లు, బాలామృతం, న్యూట్రిషన్ కిట్లు, ఎండు ఖర్జూరం, ఐరన్ ఫోలిక్ మాత్రలు, సిరప్ ఇస్తున్నామని చెబుతున్నా ఆచరణలో మాత్రం బాధితులకు అందకపోవడం వల్లే సమస్య ఉత్పన్నమవుతున్నట్లు శ్రామిక మహిళా నేత ఆర్ లక్ష్మి పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మరింత పూర్తిస్థాయి సర్వే నిర్వహించి బాధితులకు పౌష్టికాహారాన్ని అందించి భవిష్యత్ తరాలను కాపాడాలని ప్రజాసంఘాల నేతలు కోరుతుండటం గమనార్హం.

తిరుపతిలో జరిగిన వామపక్షాల 'ప్రచారభేరి' బహిరంగసభలో ప్రసంగిస్తున్న మంతెన సీతారాం, వేదికపై కె.నారాయణ, వి.నాగరాజు, పి.మురళి, హాజరైన పార్టీ శ్రేణులు

### తిరుపతి అభివృద్ధిని అడ్డుకుంటున్న..

# బిజెపికి బుద్ధి చెబుదాం..!

**వామపక్షాల 'ప్రచారభేరి' సభలో వక్తలు**

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతి అభివృద్ధికి నిరంతరం అడ్డుకుంటున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని సిపిఎం, సిపిఐ నేతలు ఉద్ఘాటించారు. తిరుపతి పాత కార్పొరేషన్ కార్యాలయం ఎదుట వామపక్షాల 'ప్రచారభేరి' బహిరంగసభ శుక్రవారం సాయంత్రం జరిగింది. 'ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం, దేశాన్ని కాపాడుకుందాం' అనే నినాదంతో సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు టి.సుబ్రమణ్యం, విశ్వనాథ్ అధ్యక్షతన సభ జరిగింది. సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారామ్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, వారి అనుచరగణం చేస్తున్న మతోన్మాద తీరును క్షేత్రస్థాయికి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. మోడీ తిరుపతి సాక్షిగా ఇచ్చిన హామీలను ఒక్కటీ అమలు చేయలేదన్నారు. తిరుపతిలో ఏర్పాటు చేసిన మన్నవరాన్ని గుజరాత్‌కు తీసుకెళ్లారన్నారు. విశాఖ ఉక్కును అదానీకి అప్పగించడం బాధాకరమన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఓబులేష్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్ ప్రజా సొమ్మును భోంచేసి, ఎంగిలి మెతుకులు విదిలిస్తున్నారన్నారు. విశాఖ పరిశ్రమను ప్రభుత్వంలోనే కొనసాగించే వరకూ ఎర్రజెండాలు నిద్రపోవని అన్నారు. మే 4న జరిగే రాస్తారోకోలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వందవాసి నాగరాజు, పి.మురళి మాట్లాడుతూ ప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందిస్తున్న స్విమ్స్‌లో వైద్యనిపుణులుగా హిందువులు తప్ప వేరే మతస్తులు ఉండరాదని బిజెపి ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తిరుపతి అభివృద్ధి అంటే వారికి ఇష్టం లేదన్నారు. విభజన జిల్లాకు తాత్కాలికంగా టిటిడి భవనాన్ని కలెక్టర్ కార్యాలయానికి వాడుతామంటే అడ్డుకున్నారని గుర్తు చేశారు. ఫ్లైఓవర్ నిర్మించాలంటే కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారన్నారు. స్విమ్స్‌లో వైద్య నిపుణులను నియమించకుండా మంత్రగాళ్లను, బాబాలను నియమించాలా? అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు కందారపు మురళి, హేమలత, జయచంద్ర, సాయిలక్ష్మి, ఆర్.లక్ష్మీ, మాధవ్, వేణుగోపాల్, మునిరాజా, బుజ్జమ్మ, రాధాకృష్ణ, సిపిఐ నాయకులు రామానాయుడు, మురళీ, కుమార్‌రెడ్డి, నదియా, రాధాకృష్ణ, చలపతి, శివ, రాజా, జయలక్ష్మీ పాల్గొన్నారు.

### స్టీల్ ప్లాంట్‌ను డంపింగ్ యార్డుగా మార్చేస్తారు : నారాయణ

విశాఖపట్టణం స్టీల్‌ప్లాంట్‌ను ఆదానికి అప్పగిస్తే దాన్ని డంపింగ్ యార్డుగా వాడుకోవడం తథ్యమని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పష్టం చేశారు. తిరుపతి సిపిఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం అన్ని వ్యవస్థలను మేనేజ్‌చేస్తోందని మరోసారి నిరూపితమైందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై బిజెపి రెండు నాల్కుల దోరణి ప్రదర్శిస్తూ, ఇప్పటికే ప్రయివేట్ పరం చేసేందుకు 90 శాతం పనులు జరిగాయన్నారు. ఆదానికి కట్టబెట్టేందుకే మోడి పూనుకున్నాడన్నారు. మోడి ప్రాణం ఆదాని చేతుల్లో ఉందన్నారు. కేంద్రంలో మోడిబాబా 30 దొంగలు సినిమా నడుస్తోందన్నారు. మోడికి ఈ 30 మంది దత్తపుత్రులని ఎద్దేవా చేశారు.

## శ్రీనివాససేతు మూడోదశ ట్రయల్‌రన్

**తిరుపతి టౌన్ :** తిరుపతిలో నిర్మిస్తున్న శ్రీనివాససేతు మూడో దశ పనులు పూర్తయ్యాయి. ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌లు శుక్రవారం ట్రయల్‌రన్ నిర్వహించారు. తిరుచానూరు నుంచి తిరుపతిలోకి ప్రవేశించే మార్కెట్‌యార్డు సర్కిల్ దగ్గర నుంచి శ్రీనివాససేతు మొదలై లక్ష్మీపురం సర్కిల్ మీదుగా రామానుజ సర్కిల్ వద్ద నుంచి రేణిగుంట రోడ్డులోని కళాంజలి వరకూ పనులు పూర్తయినట్లు తెలిపారు. ఇపుడు ప్రారంభించిన ట్రయల్‌రన్‌ను పూర్తిస్థాయిలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి చేతుల మీదుగా త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ద్విచక్రవాహనాలపై ప్రయాణించి ట్రయల్‌రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు గణేష్, కార్పొరేటర్ ఆంజినేయులు, ఎస్ఇ మోహన్, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఆప్కాన్ స్వామి, ఎయికామ్ బాలాజీ పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో పేదలకు 25శాతం ఉచిత ప్రవేశాలు : కలెక్టర్

**తిరుపతి టౌన్ :** ప్రైవేట్ పాఠశాలల్లో పేదలకు 25శాతం ఉచిత ప్రవేశాలు కల్పించనున్నట్లు కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి గురించి గ్రామ పంచాయతీ స్థాయిలో అవగాహన, ప్రచారం కల్పించాలన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రధానమంత్రి సురక్ష యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి, జగనన్నకు చెబుదాం, ఎన్ సీ డి సర్వే, రిథమ్ యాప్ వంటి అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ సుభాష్ , పిడి, డిఆర్డిఏ జ్యోతి, డిఎల్‌డిఓ సుశీలమ్మ , డిఇఓ శేఖర్ , ఐసిడిఎస్ పి డి జయలక్ష్మీ పాల్గొన్నారు.

## సెలవు రోజునా పన్నుల చెల్లింపునకు సదవకాశం

**తిరుపతి టౌన్ :** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో సెలవు రోజునా ఆస్తి పన్ను చెల్లింపు కౌంటర్లు పనిచేస్తాయని, నగర ప్రజలు పన్నులు చెల్లించి 5శాతం రాయితీ పొందవచ్చునని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐ.ఏ.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22, 23 రంజాన్, ఆది వారం సెలవులు రోజులు అయినప్పటికీ ప్రజల సౌకర్యార్థం ఈ రెండు రోజులు నగరపాలక సంస్థ పన్నుల వసూళ్ల కేంద్రం పనిచేస్తుందని తెలిపారు.

## పాల్ హారిస్ రోటరీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

సూళ్లూరుపేట రోటరీ క్లబ్ వారు స్థానిక అలవల రోటరీ ఐ ఆస్పత్రి మిద్దె పైన నూతనంగా నిర్మించిన పాల్ హారిస్ రోటరీ కమ్యూనిటీ హాల్ ను శుక్రవారం ప్రారంభించారు. చెంగాళమ్మ ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్ర రెడ్డి ఈ హాలును ప్రారంభించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఆరణి విజయభాస్కర్ రెడ్డి, కార్యదర్శి దువ్వూరు సుబ్రహ్మణ్యం రెడ్డి సారథ్యంలో జరిగిన సమావేశంలో రోటరీ క్లబ్‌కు చెందిన కామిరెడ్డి ఆదిశేష రెడ్డి, తిరుమూరు సుధాకర్ రెడ్డి, వేనాటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చెంగాళమ్మకు ఇస్రో ఛైర్మన్ పూజలు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం లో ఇస్రో చైర్మన్ సోమనాథ్ శుక్రవారం పూజలు చేశారు. శనివారం షార్ సెంటర్ నుండి జరిగే పీఎస్‌ఎల్వీ–సీ 55 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని అమ్మణ్ణి కోరుకున్నారు. ముందుగా ఆలయం వద్ద ఆయనకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసులు రెడ్డి, చైర్మన్ బాలచంద్ర రెడ్డి స్వాగతం పలికారు. ఇస్రో చైర్మన్ ఆలయంలోని పరివార దేవతలను దర్శించిన అనంతరం చెంగాళమ్మను దర్శించి పూజలు చేశారు. ఈ సందర్భముగా ఆలయం ఈఓ ఆళ్ళ శ్రీనివాసులు రెడ్డి, చైర్మన్ బాలచంద్ర రెడ్డి సంయుక్తముగా ఇస్రో చైర్మన్ కు ఆలయ మర్యాదలు అందజేశారు. ఇస్రో చైర్మన్ సోమనాథ్ మాట్లాడుతూ పి ఎస్ ఎల్ వి –సి55 రాకెట్ ప్రయోగం శనివారం మధ్యాహ్నం 2 గంటల 20 నిమిషాలకు ఉంటుందని దీనికి సంబంధించిన కౌంట్ డౌన్ శుక్రవారం మధ్యాహ్నం12 :50 కి ప్రారంభమై 25 గంటల 30 నిమిషాల పాటు కొనసాగుతుందని తెలియజేసారు. ఏడాదికి 12 ప్రయోగాలు చేయడం లక్షంగా ఇస్రో షార్ లో ప్రత్యేక వసతులను సమకూర్చిందని, ఇప్పుడు జరిగే ప్రయోగం పూర్తిగా వాణిజ్య ప్రయోగమని, పూర్తి స్థాయి వాణిజ్య ప్రయోగాలలో ఇది ఐదవది అని ఆయన తెలిపారు. సింగపూర్ కి చెందిన టెలియోస్ ఉపగ్రహంను ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రయోగం విజయవంతం కావడానికి చెంగాళమ్మ ఆశీస్సులకోసం వచ్చినట్లు తెలిపారు. తరువాత ప్రయోగం జిఎస్ఎల్వి రాకెట్ ద్వారా నావికా ఉపగ్రహ ప్రయోగం ఉంటుందని, అలాగే చంద్రయాన్ త్రీ ప్రయోగం, ఆదిత్య ప్రయోగాలు ఉంటాయని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు ముప్పాళ్ల చంద్ర శేఖర్ రెడ్డి,వంకా దినేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి విరిగిపడిన చెట్లు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ/ తిరుమల

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రంలో అకాలంగా ఈదుర గాలులతో వర్షం కురిసింది. చెట్లు విరిగి రోడ్డుకి అడ్డంగా పడిపోవడంతో కిలోమీటర్ల దూరం వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఈ ట్రాఫిక్ వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అంతేకాకుండా శుక్రవారం మండల కేంద్రంలో సంత జరిగేటటువంటి ప్రదేశంలో భారీ వక్షాలు నేలకొరిగాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి సంతకు వచ్చేటటువంటి కొనుగోలుదారులు నానా ఇబ్బందులు పడుతూ కొనుగోలు చేసుకున్నారు. మెయిన్ రోడ్ లో ఉన్నటువంటి ఆర్ఎస్ ఫ్యాషన్స్ బట్టల దుకాణం యొక్క పైకప్పు రేకుల మొత్తం ఎగిరిపోవడం చేత సుమారుగా 8లక్షల సరుకు మొత్తం తడిచిపోయిందని ఆర్ఎస్ ఫ్యాషన్స్ ఓనర్ ఉగ్గుమూడి రాజశేఖర్ తెలిపారు.

### తిరుమలలో వడగండ్ల వర్షం

తిరుమల కొండపై వడగండ్ల వర్షం కురిసింది. శుక్రవారం మధ్యాహ్నం వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. బలమైన ఈదురుగాలులు వీచాయి. వడగళ్లతో కూడిన వర్షం కురవడంతో తిరుమల వర్షపు నీటితో నిండిపోయింది. పలు చోట్ల భారీగా వర్షపు నీరు ప్రవహించింది. షాపింగ్ కాంప్లెక్స్ ల్లోకి నీరు ప్రవేశించింది. ఈ వర్షం కారణంగా ఎండవేడిమి నుంచి భక్తులకు ఉపశమనం కలిగింది.

## ఘనంగా పసుపులేటి పుట్టినరోజు సంబరాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

జనసేన జిల్లా అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టరు పసుపులేటి హరిప్రసాద్ జన్మదిన వేడుకలను శుక్రవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. తిరుపతిలోని పలు చోట్ల అన్నదానాలు, సేవా కార్యక్రమాలు చేపట్టారు. బైరాగిపట్టెడ, జీవకోన, కఫిలతీర్థం, రుయా హాస్పిటల్, రైల్వేస్టేషన్ వద్ద వేలాది మందికి అన్నదానం చేపట్టారు. డిబిఆర్ రోడ్డులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బర్తడే సంబరాలు నిర్వహించి, కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు డాక్టరు హరిప్రసాద్‌కు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కిరణ్‌రాయల్, రాజారెడ్డి, రాజేష్‌యాదవ్, పవన్, ఆకేపాటి సుబాషిణి, మునిచంద్ర, రాజా, వినయ్, మాజీ ఎంఎల్ఎ సుగుణమ్మ, ఎంఎల్‌సి సిపాయి సుబ్రమణ్యం, కోడూరు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.






# పశు'దాణా'పైనా 'జీఎస్టీ'

**మోడీ సర్కారు అనుసరిస్తున్న విధానాలతో పాడి రంగం కుదేలవుతోంది. పాలు, పాల పదార్థాలపై జీఎస్టీ మోపి ఆ రంగంపై తీరని దెబ్బకొట్టిన బీజేపీ సర్కారు, పశువులు తినే దాణాపైనా జీఎస్టీ విధించి పాడి రైతుల నడ్డి విరిచింది. తవుడు, కొబ్బరిపిండి, మక్కపిండి, పెసరపొట్టు ఇతర దాణాపై 5 శాతం జీఎస్టీ విధించటంతో పాడి రైతు లబోదిబోమంటున్నాడు. ఇప్పటికే ఇల్లు గడవటానికే అష్టకష్టాలు పడుతున్న తమకు, పశువుల దాణా, ఇతర నిర్వహణ ఖర్చులు గుదిబండలా మారాయని గోడు వెళ్లబోసుకొంటున్నారు.**

**పాడిరంగాన్నీ వదలని మోడీ / మండిపడుతున్న పాడి రైతులు**

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పశువుల దాణా ధరలు కరోనాకు ముందు, ఆ తర్వాత అన్నట్టు మారాయి. ప్రస్తుతం క్వింటా తవుడు రూ.3 వేలు, కొబ్బరి పిండి రూ.5 వేలు, మకపిండి, పెసర పొట్టు రూ. 2,300, పత్తి పిండి రూ.3,800, గోధుమలు రూ.2,400, బబ్బెర పొట్టు రూ.2,450 చొప్పున ఉండగా, గతంలో ఉచితంగా లభించిన ఎండు గడ్డి ప్రస్తుతం ఒక గడ్డి కట్ట రూ.150 ధర పలుకుతోంది. అయితే పెరిగిన ధరలకు అనుగుణంగా పాలు సేకరించే సంస్థలు పాల ధరలు పెంచటం లేదనీ, పాల ఉత్పత్తి భారంగా మారుతోందని పాడి రైతు వాపోతుండటం బాధాకరం.

కేంద్రం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పాడి రంగంపై మోడీ ప్రతాపం చూపిస్తాడని ఎవ్వరూ ఊహించని పరిస్థితి. పాలు, పాల ఉత్పత్తులు, దాణా అమ్మకాలపై జీఎస్టీ విధించి ధరలు పెంచేసిన కేంద్రం పాడి రైతుకు మాత్రం మొండి చెయ్యే చూపుతున్నారు. ఫలితంగా పాడి పరిశ్రమ వైపు రైతులు అనాసక్తి కనబరుస్తున్నారు. మోదీ సర్కారు తీరుతో విసిగివేసారిన పాడి రైతులు ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన కూడా చేపట్టని సంగతి తెలిసిందే. దాణాపై విధించిన 5 శాతం జీఎస్టీని వెంటనే తొలగించాలంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**పెరుగుతున్న నిర్వహణ ఖర్చు**

పశువులకవసరమైన దాణా, కొబ్బరిపిండి, మినపపొట్టు, వరిగడ్డి ధరలు అధికంగా పలుకుతుండటంతో పశుపోషణ భారంగా మారిందని పాడి రైతులు వాపోతున్నారు. ఒక గేదెకు రెండు పూటలా కలిపి 12 కిలోల దాణా పెడితే ఒక పూటకు 7 నుంచి 8 లీటర్ల పాలు ఇచ్చేది. కానీ ప్రస్తుతం ఒక పూటకు

4 నుంచి 6 లీటర్లు మాత్రమే ఇస్తున్నాయనీ, దాణా ఖర్చు పెరగటం, దిగుబడి తగ్గటంతో నష్టం వస్తోందని రైతులు చెప్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ పంటలకు మద్దతు ధర ప్రకటించకపోవడంతో తిరుపతి జిల్లాలో వ్యవసాయం దండగ అన్న పరిస్థితికి రైతన్న వచ్చేశాడు. ఈ నేపథ్యంలో ఎక్కువమంది రైతులు వాణిజ్య పంటల సాగుపై ఎక్కువ మక్కువ చూపుతున్నారు. దీంతో వరి, వేరు శెనగ పంటల సాగు తగ్గి పశువలకు ఎండుగడ్డి కొరత ఏర్పడుతోంది. దీంతో పల్లెల్లో విరివిగా దొరికే ఎందుగడ్డిని రైతులు అధిక ధరలు వెచ్చించి కొనుగోలు చేయాల్సి వస్తోంది. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 1.78 లక్షల మంది రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వీరిలో ఎక్కువమంది ఆవులు, గేదెల పాలు అమ్ముకోవడం ద్వారానే బతుకున్నారు. ఈ నేపథ్యంలో పశు వైద్య శాఖ సబ్సిడీ పై అరకొరగా దాణా సరఫరా చేస్తున్నా అందరికీ అందని పరిస్థితి. దీంతో పాడి రైతులు ప్రయివేటుగానే దాణా ను కొనుగోలు చేస్తూ నష్టపోతున్నారు. ఇప్పటికైనా జగన్ సర్కారు పాడి రైతుకు అండగా నిలిచేలా పాల ఉత్పత్తికి ప్రోత్సాహం కల్పించి లీటర్‌కు కనీసం రూ.5 ఇన్సెంటివ్ పెంచాలని రైతులు కోరుతున్నారు. అదేవిధంగా మూతపడ్డ డెయిరీలను తిరిగి ప్రారంభించి పాడి రైతుకు బాసటగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




ప్రజాశక్తి
www.prajasakti.com



# ప్రభుత్వ సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

**- సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**ప్రజాశక్తి-దొరవారిసత్రం:** రాష్ట్రంలో పేదల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కారణంగానే గ్రామాల్లో ప్రజలు పార్టీకి నీరాజనం పడుతున్నారని.. ప్రభుత్వ సంక్షేమ పథకాలే ముఖ్యమంత్రికి శ్రీరామరక్ష అని సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు. ఆయన శుక్రవారం దొరవారిసత్రం మండలం కొత్తపల్లి సచివాలయం పరిధిలోని పూలతోట, వడ్డీకండ్రిగ గ్రామాలలో 'గడపగడప మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పథకాలు కరపత్రాల అందిస్తే ఇంటింటికీ వెళ్లి ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా.. లేవా అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని ఆశీర్వదించి ఓటు వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే కోరారు. ఆయనకు గ్రామాల్లో కర్పూర హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట చెంగాలమ్మ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, వైసీపీ మండలాధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, మండల నాయకులు మునస్వామినాయుడు, బాబురెడ్డి, బాబునాయుడు, సురేష్‌రెడ్డి, అంకయ్య, తహశీల్దారు గోపిరెడ్డి, ఎంపీడీవో సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో అవినీతి జరిగితే చర్యలు

**ప్రజాశక్తి-ఓజిలి:** ఉపాధి పనుల్లో సిబ్బంది అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పీడీ శ్రీనివాస్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఉపధి హామీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 2021-2022 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టిన 426 పనుల వివరాలు వెల్లడించారు. పనులకు రూ.12.54 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీ చేసిన వివరాలను చదివి వినిపించారు. ఇందులో రూ.57 వేలు రికవరీకి ఆదేశించారు. కార్యక్రమంలో డీవీవో భాగ్యలక్ష్మి , అంబుడ్స్‌మెన్ పరమేశ్వర్‌రెడ్డి, ఎస్ఆర్పీ ఎంఎస్ రాజు, ఎంపీడీవో వి.రజినీకాంత్ , ఏపీవో ఉషారాణి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీతోనే సమస్యలకు పరిష్కారం

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** బీటీఆర్ కాలనీలో శుక్రవారం 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని' కార్యక్రమంలో భాగంగా చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీటీఆర్ కాలనీలో నీటి సమస్య అధికంగా ఉందని.. పది రోజులకు ఓసారి నీరు వదులుతున్నారని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తిరుపతి రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, ఈశ్వరయ్య, పెరుగు భాస్కర్ రెడ్డి, జడారెడ్డి భాస్కర్ రెడ్డి, సురేష్ నాయుడు, తలారి చంద్ర, రామ్మూర్తి, భాను పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 'నకిలీ పత్రాలతో స్వాహా'పై విచారణ



**ప్రజాశక్తి-బాలాయపల్లి:** యాచావరం సహకార సంఘంలో నకిలీ పత్రాలతో రుణాలు స్వాహాపై ఫిర్యాదు మేరకు శుక్రవారం సహకార సంఘం సీనియర్ ఇన్‌స్పెక్టర్ మధు విచారణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రావిళ్ల గోపాల్‌నాయుడు ఫిర్యాదు మేరకు సహకార సంఘంలో ఉద్యోగం చేస్తున్న సత్యనారాయణ, వారి కుటుంబ వ్యక్తుల పేర్లతో నకిలీ పాసు పుస్తకాలు సృష్టించి సహకార సంఘాన్ని పక్కదారి పట్టించారని విచారణ చేయడం జరిగిందన్నారు. ఖాతా నెంబరు 621 లో ఉన్న 5 ఎకరాల భూమికి సంబంధించి నకిలీ పాసు పుస్తకాలు సృష్టించి స్వాహా చేశారని..2022 మార్చి 22 తేదీన ఫిర్యాదు చేస్తే ఇంతవరకు విచారణ చేపట్టి రికవరీ చేయకపోవడం దారుణమని విచారణ అధికారులతో గోపాల్ నాయుడు వాగ్వాదానికి దిగారు. సహకార సంఘం ఉద్యోగి అని ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేసినా ఏడాది నుంచి కాపాడటం ఏంటని ప్రశ్నించారు.

## వాయు కాలుష్యంపై అవగాహన ర్యాలీ

**ప్రజాశక్తి-కోట:** విద్యానగర్‌లోని ఎన్.బి.కే.ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగ ఆధ్వర్యంలో సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజినీర్స్ ఇండియా సౌజన్యంతో వాయు కాలుష్యం, మానవ ఆరోగ్యంపై ప్రతికూల ఫలితాలు అనే అంశంపై సైకిల్ మారథాన్ నిర్వహించారు. కళాశాల నుంచి బయలుదేరి గూడూరు టవర్ క్లాక్ వరకు ర్యాలీగా వెళ్లారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి. విజయ్ కుమార్‌రెడ్డి, డీఎస్పీ ఎం.సూర్యనారాయణరెడ్డి హాజరై సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్యాకల్టీ అడ్వైజర్ ఎమ్.సుబ్బారెడ్డి, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ కిషంధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బలిజ భవన్ ప్రహరీ పనుల పరిశీలన

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** తిరుపతి నరసింహతీర్థం వద్దనున్న బలిజ భవన్ ప్రహరీ నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, మేయర్ శిరీషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ బలిజలు తనకు సోదరులని, వారికీ ఏ కష్టం వచ్చినా ముందుంటానన్నారు. బలిజభవన్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు కషి చేస్తానన్నారు. నీలం బాలాజీ, ఆర్కాట్ కష్ణప్రసాద్, ఆళ్వార్ మురళిని అభినందించారు. కార్యక్రమంలో నందగోపాల్, సురేష్, సత్య, ద్వారక, రవీంద్ర, రమేష్, సుబ్రహ్మణ్యం రాయల్, చెంచుకష్ణ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వారంరోజుల్లో శ్మశాన సమస్యకు పరిష్కారం

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** తిరుపతి-కరకంబాడి మార్గంలోని తిమ్మినాయుడిపాళెం దళితుల దీర్ఘకాలిక శ్మశాన వాటిక సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ వెంకటరమణారెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. తిమ్మినాయుడిపాళెం దళితులు జిల్లా అధికార యంత్రాంగం నుంచి అందుకున్న పిలుపు మేరకు దాదాపు 100 మంది దళితులతో కలిసి జిల్లా కలెక్టర్ ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శాశ్వతంగా పరిష్కారం కలిగేలా చర్యలు చేపడుతామని ప్రకటించినట్లు తిమ్మినాయుడిపాళెం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కాయం వెంకటరత్నం తెలిపారు.

## జాతీయ స్థాయి ప్రాజెక్ట్ ప్రదర్శన

**ప్రజాశక్తి-గూడూరు టౌన్:** గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో నేషనల్ లెవెల్ ప్రాజెక్ట్ కాంపిటీషన్-2023 ను నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి 230 ప్రదర్శలు వివిధ ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రదర్శించినట్లు గూడూరు కళాశాల ప్రిన్సిపల్ శివప్రసాద్ తెలిపారు. సైంటిస్టులు విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సకాలంలో అందని ఉద్యోగుల జీతాలు

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానా డబ్బులు ఎక్కడికి వెళుతున్నాయని, ఉద్యోగులకు కనీసం జీతభత్యాలు సకాలంలో చెల్లించలేని పరిస్థితులకు నేడు ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి విజయ్ కుమార్ విమర్శించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేవని.. విద్యా దీవెనను ఆపుతున్నామని స్వయంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెప్పడం రాష్ట్ర ప్రజానీకాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వ్యయాలపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ పాల్గొన్నారు.

## 23న అవగాహన సదస్సు

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** విద్యార్థి జీవితంలో పదో తరగతి తర్వాత ఎంచుకునే కోర్సులే వారి భవిష్యత్తును నిర్ణయిస్తాయని ప్రోగ్రెసివ్ సైకాలసీ అసోసియేషన్ ఇండియా తిరుపతి జిల్లా శాఖ అధ్యక్షులు ఎం.పద్మ అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రోగ్రెసివ్ సైకాలజి అసోసియేషన్ ఇండియా తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 23న యూత్ హాస్టల్ వేదికగా ఒక్కరోజు అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అసోసియేషన్ గౌరవ సలహాదారు వీర కిరణ్, సైకాలజిస్ట్ జనార్ధన్ పాల్గొన్నారు.

## 25న కలెక్టరేట్ ధర్నాకు తరలిరావాలి

**ప్రజాశక్తి-తిరుపతి సిటీ:** అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచాలని ఈ నెల 25న జరిగే కలెక్టరేట్ ధర్నాకు కార్మికులు తరలిరావాలని ఏపిసిఓఈ జేఏసి జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి శ్రీకాంత్, బాల సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. ఏపిసిఓఈ జిల్లా సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ అమరావతి జేఏసి నాయకులు బొప్పిరాజు వెంకటేశ్వర్లు, ఏపి కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, ఎంప్లాయిస్ జేఏసి అధ్యక్షులు కె.సుమన్ నాయకత్వంలో ప్రభుత్వ శాఖలో పని చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, పెన్షనర్ల జీతభత్యాలు, ఇతర సమస్యలపై గత నెల రోజులుగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో బాగంగా ఈ నెల 25న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు అందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. పద్మజారెడ్డి, కిరణ్, విజయన్, రామాంజులు, భూపాల్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలపై అవగాహన అవసరం

**ప్రజాశక్తి-క్యాంపస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం, మహిళ భద్రతా కేంద్రం, న్యాయ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో కార్మిక చట్టాలపై విద్యార్థి నులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం హ్యూమానిటీ బ్లాక్ వన్ సెమినార్ హాలులో నిర్వహించారు. "టెస్టింగ్ ఫర్ డిస్క్రిమినేషన్ ఇన్ లా ఫిర్మ్స్ " అనే అంశంపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం జరిగింది. కెనడాలోని డల్హౌసీ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ స్టీఫెన్ మెచౌలన్ హాజరయ్యారు. ఉదాహరణలతో కూడిన లేబర్ చట్టాలు, లీగల్ ఫిర్మ్ లలో మహిళకు ఉన్న అవకాశాలు గురించి వివరించారు. న్యాయ విభాగం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ టి.సీతా కుమారి, మాధురి పరదేశి, పి. మాధవి, ఉమాదేవి, అర్థశాస్త్రం, న్యాయ విద్యార్థినులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల హక్కులు కాపాడాలి

**- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళీ**

**ప్రజాశక్తి-క్యాంపస్:** వ్యవసాయ కళాశాల కాంట్రాక్టు కార్మికుల హక్కులు కాపాడాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళీ డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశం కళాశాల ఆవరణలోని మైదానంలో జరిగింది. ఈ సందర్భంగా కందారపు మురళీ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులు గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ కనీసం వేతనం ఇవ్వడం లేదన్నారు. ఒక్కరోజు వేతనం రూ.340 ఇస్తున్నారని..లేబర్ యాక్ట్ ప్రకారం రూ.750 ఇవ్వాలని డిమాండు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెబుతున్నప్పటికీ అది ఎక్కడా అమలు చేయడం లేదని.. మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని, రూ.5 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జయచంద్ర, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గండికోట నాగ వెంకటేష్, వ్యవసాయ కాంట్రాక్ట్ కార్మికులు యూనియన్ గౌరవాధ్యక్షుడు చిన్నబాబు, యూనియన్ అధ్యక్షురాలు వరలక్ష్మి, కార్యదర్శి రాకేష్, ఉపాధ్యక్షురాలు చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అందని టిడ్కో ఇళ్లు

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** గత టీడీపీ ప్రభుత్వంలో మాజీ మంత్రి, స్వర్గీయ గాలి ముద్దుకష్ణమనాయుడు మంజూరు చేయించిన నగరి నియోజకవర్గంలోని పుత్తూరు పట్టణంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను పేదలకు పంపిణీ చేయడం వైసీపీ ప్రభుత్వానికి ఇష్టం లేదని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ అన్నారు. శుక్రవారం ఆయన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి రోజాకు ఛాలెంజ్ సెల్ఫీ తీశారు. టీడీపీ ప్రభుత్వంలో పుత్తూరులోని వినాయకపురంలో పేదలకు నాడు కట్టించిన 1080 టిడ్కో ఇళ్లను పేదలకు పంపిణీ చేయకపోవడం దారుణమన్నారు. దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేసి పేదలకు పంచకుండా వదిలేశారని వాపోయారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నంనాయుడు, గంజి మాధవయ్య, రావిళ్ల మాధవనాయుడు, కరుణ యాదవ్, గంగాధరం, గజపతి పాల్గొన్నారు.

## రామకృష్ణాపురంలో చలివేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** రామకృష్ణాపురం సచివాలయం ఎదుట శుక్రవారం సర్పంచ్ విరిత దేవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో పుత్తూరు సీఐ లక్ష్మీనారాయణ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సచివాలయానికి వచ్చే ప్రజలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండేలా వేసవిని దృష్టిలో ఉంచుకుని మొట్టమొదటిసారిగా సర్పంచ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం అభినందనీయమన్నారు. అలాగే వేసవి కాలంలో పిల్లలు బావుల్లో, చెరువుల్లో, కుంటల్లో ఈతకు వెళ తున్నారని.. తల్లిదండ్రులు వారిని పర్యవేక్షించాలని సూచించారు. పిల్లలు, వృద్ధులు ఎండల్లో తిరగరాదన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మునినరేష్ కుమార్, వైసీపీ నాయకులు దేవేంద్రరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.

**కోట తహశీల్దారు కార్యాలయంలో...**

**కోట:** కోట తహశీల్దారు కార్యాలయ ఆవరణలో శుక్రవారం వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని తహశీల్దారు మల్లికార్జున్‌రావు చేతుల మీదుగా ప్రారంభించారు. సిబ్బంది పాల్గొన్నారు.

**గూడూరు టౌన్ :** రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి రామానాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భాస్కర్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూమిని సంరక్షించుకోవడం యువత బాధ్యత

**ప్రజాశక్తి-క్యాంపస్:** ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో పెరుగుతున్న జనాభా సహజ వనరులను క్రమపద్ధతిగా వినియోగిస్తూ భూమిని పరిరక్షించుకోవడంలో యువత పాత్ర, బాధ్యత కీలకమని ఎస్వీయూ ఎన్విరాన్మెంటల్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య దామోదరం అన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ సెట్విన్ నందనం అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సెట్విన్ మేనేజర్ మోహన్ కుమార్ మాట్లాడుతూ భూమిని కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్లు కీలకంగా వ్యవహరించాలి : ఎస్పి

**ప్రజాశక్తి-తిరుపతి సిటీ:** విలేజ్, వార్డు అడాప్టెడ్ కానిస్టేబుల్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, నియంత్రణ, నిర్వహణకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి సూచించారు. స్థానిక పోలీసు గెస్ట్ హౌస్‌లో ఈస్టు, వెస్ట్, తిరుమల సబ్‌డివిజన్లు, ఎస్‌సి, ఎస్‌టి సెల్, ట్రాఫిక్, క్రైమ్ విభాగాల పోలీసు అధికారులతో జిల్లా ఎస్పి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ విద్రోహ చర్యలకు పాల్పడేవారు, ఆకతాయిలను గుర్తించి, తరుచూ వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బీట్ వ్యవస్థను బలోపేతం చేసి, రాత్రి వేళ్లలో వీలైనంత ఎక్కువ మంది సిబ్బందితో ఎక్కువ బీట్లను ఏర్పాటు చేసి, గస్తీ నిర్వహించాలన్నారు. శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్‌పీలు కులశేఖర్, విమలకుమారి, మునిరామయ్య, సెబ్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్ర పాల్గొన్నారు.

## ఏఎంసీ ఛైర్మన్‌గా సంధ్య ప్రమాణ స్వీకారం

**ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ:** బుచ్చినాయుడు కండ్రిగ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఉగ్గుమూడి సంధ్య ఎంపీ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధ్యక్షతన శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. వైస్ ఛైర్మన్‌గా సుబ్రహ్మణ్యం రెడ్డి, కమిటీ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేపట్టారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గురునాథం, గోపాల్‌రెడ్డి, జయచంద్ర నాయుడు, మూడు మండలాల నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు, కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

### నేరాలు - ఘోరాలు

## వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

**ప్రజాశక్తి-దొరవారిసత్రం:** రెండు వేర్వేరు ప్రమా దాల్లో ఇద్దరు మృతి చెందిన సంఘటన దొర వారిసత్రం మండలంలో శుక్రవారం జరిగింది. మండలం పరిధిలోని వేణుంబాకం గ్రామానికి చెందిన విన్నమాల మోహన్ (25) నాయుడుపేటలో వంట మాస్టర్ పనికి వెళ్లి తిరిగి తన స్వగ్రామానికి దిచక్రవాహనంపై వస్తుండగా కలగుంట గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై అదుపుతప్పి పడ్డాడు. ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే నాయుడుపేట మండలం పెరికలపాటి కండ్రిగ గ్రామానికి చెందిన దినేష్(20) అనే యువకుడు సూళ్లూరుపేటకు వెళ్లి తను పనులను ముగించుకొని తిరిగి తన స్వగ్రామానికి వెళుతుండగా గ్రామ సమీపంలోని అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని పడ్డాడు. ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పెళ్లకూరు ఎస్సై కృష్ణారెడ్డి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలి

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** తిరుపతి నగర పరిధిలోని ఎమరాల్డ్స్ కళాశాలలో విద్యార్థుల్లో దాగివున్న సజనాత్మకతను వెలికితీయడానికి ఈ-క్వెస్ట్ 23 కార్యక్రమాన్ని నిర్వహించామని ఎమరాల్డ్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్ తెలిపారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి పలు పోటీలను నిర్వహించారు. పోటీలలో విజేతలకు అచీవర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అనన్య నారాయన్ గెలుచుకుందన్నారు. కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్లు మునిరత్నం, జానకిరామ్, నాదముని, శ్రీనివాసులు, పార్థసారథి, ప్రిన్సిపల్ జాఫర్ వల్లి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎస్వీసీఈలో కళాశాల వార్షికోత్సవం

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** తిరుపతి-కరకంబాడి మార్గం లోని శ్రీ వెంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల వార్షికోత్సవ వేడుకలను జోష్ -2023 పేరుతో ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన కళాశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. కళాశాల ఛైర్మన్ ఏ. గంగిరెడ్డి, వైస్ ఛైర్మన్ ప్రకాష్ అంబవరం, సెక్రటరీ ప్రదీప్ అంబవరం హాజరై మాట్లాడారు. విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాలలో రాణించడంతో పాటు ప్రస్తుత పోటీ వాతావరణంలో నిలదొక్కుకోవాలంటే నిరంతర సాధన, నైపుణ్యం అవసరమన్నారు. విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి, డాక్టర్ మురళి, డాక్టర్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## సరికొత్త హంగులతో తిరుచానూరు శ్మశానం

**ప్రజాశక్తి-తిరుచానూరు:** తిరుపతి గోవిందదామం తరహాలో తిరుచానూరు శ్మశాన వాటికను కొత్త హంగులతో పనులు చేస్తామని సర్పంచ్ రామచంద్రారెడ్డి తెలిపారు. శ్మశానానికి పంచాయతీ నిధులు రూ.30 లక్షలు వెచ్చించి ప్రహరీ నిర్మిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం శ్మశాన వాటిక పనులను పరిశీలించిన ఆయన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నుంచి రూ..5 కోట్ల నిధులు కేటాయించారని.. నూతన టెక్నాలజీతో పనులు చేపడుతామని తెలిపారు. ప్రహరీ నిర్మాణంతోపాటు తుడా, పంచాయతీ, దాతల సహకారంతో విద్యుత్ టెక్నాలజీని ఉపయోగించి కర్మక్రియలు చేసుకునేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. దీంతోపాటు కర్మక్రియలకు వచ్చే ప్రజలు సేదతీరేలా షెడ్లు, నీటి సౌకర్యం, మొక్కల పెంపకం చేపడుతున్నామన్నారు. 9 అడుగుల శివుడి విగ్రహం నిర్మాణం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి పంచాయతీ పాలకవర్గం సంపూర్ణ ఆమోదం తెలిపిందని తెలిపారు. తిరుపతి తర్వాత తిరుచానూరులో పెద్ద శ్మశాన వాటిక నిర్మాణం జరుగుతుందని వివరించారు.

**IN THE COURT OF PRL. JUNIOR CIVIL JUDGE-CUM-J.F.C.M., PUTTUR.**
**E.P.NO.63/2022,**
**O.S.NO.84/2020**

BETWEEN:-
T.R.RAMESH @T.M.RAMESH ......Decree Holder
AND
D.MURALI ....Judgment debtor

**NOTICE TO THE JUDGMENT DEBTOR:-**

D. Murali,
S/O Late Doraswamy Naidu
Residing at Nandhi Mangalam
Village & post
Puttur Mandal,
Chittoor Dist.

Please take notice that, the Decree Holder filed the E.P.against you for recovery of decree debt by way of sale in respect of the E.P. Schedule mentioned property and the above case is posted on 28/04/2023 for your appearance. Hence, on that day you may attend at 10.30A.M. before Hon'ble court as stated Supra either in person or through your advocate, failing which the matter will be decided as exparte against you, This is the order of this Hon'ble court

**Sd/-**
**N.MURUGESHAN REDDY**
**ADVOCATE, PUTTUR**
**CELL NO.9346628144**